క్లుప్తంగా

ఘనంగా కేటీఆర్ బర్త్‌డే



నిజాంసాగర్/ఎల్లారెడ్డి రూరల్/బాన్సువాడ/మద్నూర్ : నిజాంసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే, మాజీ జెడ్పీచైర్మన్ దఫేదార్ రాజు ఆధ్వర్యంలో కేటీఆర్ బర్త్‌డే కేక్ కట్ చేసి, ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ, గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మద్నూర్ మండలంలోని మేనూర్‌లో బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా జుక్కల్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కంచిన్ హన్మండ్లు, విజయ్, రవి, రాజు, భూమన్న, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి ప్రాంగణంలో కేక్ కట్ చేశారు. బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు సతీష్, కౌన్సిలర్ శ్రీనివాస్ తదితరులున్నారు. బాన్సువాడ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీఆర్‌ఎస్ నాయకులు మొక్కలు నాటారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, నాయకులు శివ, సాయిలు, మోలాన్ తదితరులు ఉన్నారు.

ఎస్పీకి సన్మానం



కామారెడ్డి అర్బన్ : ఎస్పీ సింధుశర్మను బ్రాహ్మణ సంఘం జిల్లా కమిటీ నూతన కార్యవర్గ ప్రతినిధులు బుధవారం కలిసి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. బ్రాహ్మణ సంఘం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను ఎస్పీకి వివరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పాలోజ్యుల శ్రీనివాస్‌శర్మ, మహిళా ఉపాధ్యక్షురాలు సమిలికొండ సునీత, కార్యదర్శి, అరుంధతి, ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్, కోశాధికారి నవీన్‌కుమార్ తదితరులున్నారు.

పేట్‌సంగెంలో దేశీయ క్రీడలపై శిక్షణ



గాంధారి(ఎల్లారెడ్డి) : కనుమరుగవుతున్న దేశీయ క్రీడలను విద్యార్థులకు నేర్పిస్తున్నట్లు జెడ్పీ ఉన్నత పాఠశాల పీఈటీ లక్ష్మణ్ బుధవారం తెలిపారు. దేశీయ క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శిక్ష సప్తాహ కార్యక్రమాన్ని చేపట్టిందని పీఈటీ తెలిపారు. అందులో భాగంగా ఏడు రోజులపాటు విద్యార్థులకు అష్టాచెమ్మా, తొక్కుడు బిల్లా, దాగుడు మూతలు, ఉప్పు పంచుట, చెండాట, వంగుడు దుంకుడు, చిర్రా, గోనే, ఒంటికాలు కుంటుడు తదితర క్రీడల్లో శిక్షణ ఇస్తున్నట్లు పీఈటీ తెలిపారు.

పార్ట్‌టైం టీచర్లను క్రమబద్ధీకరించాలి



భిక్కనూరు : గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న పార్టుటైం టీచర్లను క్రమబద్ధీకరించాలని గురుకుల పాఠశాలల నిజామాబాద్ రీజియన్ పార్ట్‌టైం టీచర్ల సంఘం అధ్యక్షుడు సురేష్, ప్రధానకార్యదర్శి పీబీ సత్యంలు డిమాండ్ చేశారు. బుధవారం భిక్కనూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో వారు మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు పార్టుటైం టీచర్లకు, కాంట్రాక్టు టీచర్లను క్రమబద్ధీకరించగా కేసీఆర్ తన హయంలో కాంట్రాక్టు టీచర్లను క్రమబద్ధీకరించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న మండలానికి మూడు గురుకుల పాఠశాలల్లో తమకు రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో పార్ట్‌టైం టీచర్ల సంఘం ప్రతినిధులు రాంచంద్రబాబు, వేణుగౌడ్, శంకర్‌రావు తదితరులున్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు

- కల్వర్టుపై భారీ గుంతలు
- వాహనదారులకు ఇబ్బందులు

మాచారెడ్డి : మండలంలోని గజ్యానాయక్ తండా చౌరస్తా, ముస్తాబాద్ రోడ్డుకు నిర్మించిన కల్వర్టుపై ఏర్పడ్డ గుంతలతో ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. కల్వర్టు నిర్మాణం సరిగా లేకపోవడంతో వర్షాకాలం దానిపై నీళ్లు నిండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కల్వర్టుపై గుంతలు ఏర్పడడంతో ఆ నీటిలో అవి కనిపించకపోవడంతో బైక్‌లు అదుపు తప్పి పడిపోయి గాయాలపాలవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆస్పత్రి పాలైన జంట..

మూడు రోజుల కిందట కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఓ జంట బైక్‌పై మండలంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేటకు వెళ్లి వస్తుండగా ఆ కల్వర్టుపై ఏర్పడ్డ గుంతలు కానరాక పడిపోయారు. దీంతో ఆ జంటకు స్వల్ప గాయాలయ్యాయి. వారి వెనక వస్తున్న తోటి ప్రయాణికులు చికిత్స నిమిత్తం కామారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ప్రతిరోజు ఎవరో ఒకరు ఆ గుంతలు కానరాక పడి గాయాల పాలవుతున్నారని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టుపై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయించాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.



గజ్యానాయక్ తండా చౌరస్తా-ముస్తాబాద్ రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా మారిన కల్వర్టు

బురద రోడ్డుతో ఇబ్బందులు

- గుంతలమయంగా సదాశివనగర్ బీటీ రోడ్డు
- పట్టించుకోని అధికారులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని బీటీ రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారడంతో వాహన చోదకులు ఇబ్బందుల మధ్య ప్రయాణం చేయాల్సి వస్తోంది. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. ప్రత్యేకాధికారులను నియమించినప్పటికీ పట్టించుకునే నాథుడు లేకుండా పోయారు. వర్షాకాలంలో చిరు జల్లులకు రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. మండల కేంద్రంలోని నంది విగ్రహం నుంచి మొదలుకొని అంబేడ్కర్ చౌరస్తా వరకు గల బీటీ రోడ్డు గుంతల మయంగా మారింది. ఈ రోడ్డు గుండా ప్రతిరోజు వందల మంది రాకపోకలు సాగిస్తున్నారు.



గుంతలు పడ్డ బీటీ రోడ్డు

గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నరేశ్



బాన్సువాడలో చెత్తను తొలగింపజేస్తున్న అధికారులు



గుండూర్‌లో..



బీబీపేటలో..

బాన్సువాడ : వర్షాకాలం దృష్ట్యా మురికి కాలువల్లో మురికినీరు నిల్వ ఉండకుండా చూడాలని ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు అన్నారు. బుధవారం పట్టణంలోని 4, 13వ వార్డుల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. మురికి కాలువలు శుభ్రంగా ఉంచాలన్నారు. కౌన్సిలర్లు రుక్మిణి, బాడి శ్రీనివాస్, మెప్మా జిల్లా అధికా రి రవి శంకర్, సిబ్బంది హన్మాండ్లు, సతీష్ ఉన్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : గ్రామాల్లో పారిశుధ్యం పాటించాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యదర్శులు, ఎఫ్‌ఏలు, టీఏల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో వర్షాలు కురుస్తున్నందున మురికి కాల్వలు శుభ్రంగా ఉంచాలన్నారు. దోమలు చేరకుండా మందు పిచికారి చేయాలన్నారు. జ్వరాలు ప్రబలితే వెంటనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. మొక్కలు నాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మలహిరి, ఏపీవో అన్నపూర్ణ తదితరులున్నారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : జుక్కల్ మండలం గుండూర్, గుండూర్ తండాలో బుధవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో రోడ్లపై వరదనీరు నిల్వడంతో నీటి గుంతలను పూడ్చాలని పంచాయతీ అధికారులను ఆయన ఆదేశించారు. మురికి కాలువల శుభ్రతతో పాటు సంపూర్ణ పారిశుధ్యం పనులు చేయాలన్నారు.

బీబీపేటలో..

బీబీపేట : ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి రమేశ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ప్రత్యేకంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. పిచ్చిమొక్కలు తొలగించారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

మాచారెడ్డి : కిశోర బాలబాలికలు ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థ మానిటరింగ్ కో ఆర్డినేటర్ రాణి సూచించారు. వర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాల్వంచ మండలం ఆరేపల్లి, సింగరాయపల్లి గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న కిశోర, బాలబాలికలు 8 ,9, 10 తరగతులకు చెందిన బాలురు, బాలికలకు విడివిడిగా కౌమార దశ శిక్షణలో భాగంగా కౌమార దశలో జరిగే శారీరక , మానసిక, సామాజిక మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత, గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు రమేష్, వంశీ కృష్ణ, హెచ్‌ఎంలు జైతాలాల్, శ్రీపతి ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆస్మా, శ్రీలేఖ, సీహెచ్‌వో నాగరాజు, హెచ్‌ఎం దామోదర్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రాణి

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి



కామారెడ్డి అర్బన్ : ప్రతిఒక్కరూ లక్ష్యంతో ముందుకు సాగాలని, లక్ష్యం లేని జీవితం తెగిన గాలిపటంగా ఉంటుందని మోటివేటర్, ఇంపాక్ట్ ట్రైనర్ రమేష్ చైతన్య అన్నారు. బుధవారం కామారెడ్డి పట్టణ పరిధిలోని టేక్రియాల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ)లో 'జీవితంలో లక్ష్యాలు-సవాళ్లు' అంశంపై మాట్లాడారు. జీవితంలో కఠిన పరిస్థితులు వచ్చినప్పుడు ఆత్మస్థైర్యంతో వాటిని ఎదుర్కొవాలని ఉదాహరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవి ప్రత్యేక అధికారి లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన



భిక్కనూరు : మహిళ చట్టాలపై మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని మహిళ శిశు సంక్షేమశాఖ, మిషన్‌శక్తి మహిళ సాధికారత కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ శిరీష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలకలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే మేలు గురించి వివరించారు. షీటీంల గురించి బాలికలకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనాథ్, మహిళ సాధికారత కేంద్ర సిబ్బంది శారధ, తులసి పాల్గొన్నారు.

వనమహోత్సవాన్ని సక్సెస్ చేయాలి



తాడ్వాయి మండల కేంద్రంలో మొక్కలను నాటుతున్న ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవాన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో బుధవా రం హరితాహారం కార్యక్రమంలో భాగంగా మొక్క లు నాటాలన్నారు. కార్యదర్శి బాలు, కారోబరు స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దకొడప్‌గల్ ఆయుర్వేదిక్ ఆస్పత్రి ఆవరణలో మొక్క నాటుతున్న వైద్యుడు వెంకటస్వామి

పెద్దకొడప్‌గల్‌లో..

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆయుర్వేదిక్ వైద్యులు వెంకటస్వామి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఆయుర్వేదిక్ కార్యాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాలు శుభ్రంగా ఉండాలి

రామారెడ్డి : వర్షాకాలంలో గ్రామాలు, పల్లెలు, తండాలను శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. రామారెడ్డి గ్రామంలో బుధవారం డీపీవోతో కలిసి గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. రామారెడ్డి కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో తిరుపతిరెడ్డి, జీపీ కార్యదర్శి క్రాంతి, కస్తూర్బా గాంధీ ఎస్‌వో వనిత పాల్గొన్నారు.

గొడుకులకు గిరాకీ..



భిక్కనూరు : మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న ముసురు వానల కారణంగా రెయిన్ కోట్స్‌కు, గొడుగులకు గిరాకీ ఏర్పడింది. మండల కేంద్రంతో పాటు, పెద్దమల్లారెడ్డి, జంగంపల్లి గ్రామాల్లో ఉన్న దుకాణాల్లో రెయిన్‌కోట్లను, ఛత్రీలను ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. వరుసగా ముసురు కురుస్తుండటంతో గూన పెంకుటిళ్లు ఊరుస్తుండటంతో ప్లాస్టిక్ కవర్లను కొనుగోలు చేసి తమ ఇళ్లపై కప్పుకుంటున్నారు.

మలిదశ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి



బాన్సువాడ/బాన్సువాడ రూరల్ : మలిదశ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మలిదశ ఉద్యమ ఫోరం జిల్లా అధ్యక్షులు భూమేశ్ అన్నారు. బుధవారం మండలంలోని కొయ్యగుట్ట అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన ఆయన బాన్సువాడలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మలిదశ ఉద్యమకారుల సమస్యల గురించి ప్రొఫెసర్ కొదండరాం, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బాధ్యులు గంగాధర్ దేశ్‌ముఖ్, ఉద్యమకారులు మాసాని శేఖర్‌రెడ్డి, ఉడత గంగాధర్, దేవేందర్‌రెడ్డి, రాజేష్, సాయిబాబా, చందు, దండు విజయ్‌కుమార్, కృష్ణ, శ్యాం, మారుతి, భాస్కర్‌గౌడ్, పండరి, శ్రీనివాస్, చందర్ తదితరులు ఉన్నారు.

బీఎస్‌ఎన్‌ఎల్ సిగ్నల్ రాక ఇబ్బందులు



రామారెడ్డి : మండలంలోని రెడ్డి పేట గ్రామంలో బీఎస్‌ఎన్‌ఎల్ సిగ్నల్ రావడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఎస్‌ఎన్‌ఎల్ కస్టమర్లు తక్కువైన నేపథ్యంలో అసలు సిగ్నల్ సమస్యను సంబంధిత బీఎస్‌ఎన్‌ఎల్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని రెడ్డి పేట గ్రామస్తులు చెప్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించాలని వారు కోరతున్నారు.

ప్లాంటేషన్ పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని శెట్పల్లి, ఎక్కపల్లి గ్రామాల్లో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జామ, ఉసిరి, కానుగ, నిమ్మ, పండ్ల మొక్కలు నాటుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపీవో మలహిరి, ఉపాధి హామి క్షేత్రసహాయకులు, సాంకేతిక సహాయకులు, కూలీలు ఉన్నారు.

చిన్నమల్లారెడ్డికి ప్రత్యేక బస్సు నడపాలి

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామానికి విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు కేటాయించాలని కోరుతూ బుధవారం ఆ గ్రామ బీజేపీ నాయకులు కామారెడ్డి ఆర్టీసీ బస్ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఉదయం 8 గంటల 20 నిమిషాలకు కామారెడ్డి నుంచి రాజంపేట వరకు ప్రత్యేక బస్సు విద్యార్థుల కోసం కేటాయంచాలని దీంతో రాజంపేట, కోటాల్ పల్లి, లింగాయిపల్లి, చిన్నమల్లారెడ్డి, సరంపల్లి గ్రామాలకు చెందిన విద్యార్థులకు కామారెడ్డిలోని పాఠశాలలకు, కళాశాలలకు వస్తుంటారని తెలిపారు. అలాగే సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు కూడా బస్సును కేటాయించాలన్నారు. దీనిపై డిపో మేనేజర్ స్పందిస్తూ ప్రత్యక బస్సు ఏర్పాటు చేస్తామన్నారు.



కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

బీర్కూర్ ఎంపీవోగా మహబూబ్

బాన్సువాడ : బీర్కూర్ ఎంపీవోగా మహబూబ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బిచ్కుంద ఎంపీవోగా పని చేసిన మహబుబ్ బదిలీపై బీర్కూర్‌కు వచ్చారు. బీర్కూర్‌లో ఎంపీవోగా పని చేసిన అనిత నిజాంసాగర్‌కు బదిలయ్యారు. కొత్తగా వచ్చిన ఎంపీవోకు ఎంపీడీవో సుపరింటెండెంట్ భానుప్రకాష్ సన్మానించారు.



మహబూబ్‌ను సన్మానిస్తున్న అధికారులు

కొనసాగుతున్న వైద్యశిబిరం



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని జీపీలో బుధవారం రెండో రోజు వైద్య శిబిరం నిర్వహించినట్లు కార్యదర్శి శ్రావణ్‌కుమార్ తెలిపారు. గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలడంతో జీపీల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జ్వరాలతో బాధపడుతున్న 41 మంది నుంచి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. పీహెచ్‌సీ వైద్యురాలు హిమబిందు పర్యవేక్షణలో రోగులను పరీక్షించారు. వైద్య శిబిరాన్ని ఎంపీడీవో నరేష్ పరిశీలించారు.

సత్ప్రవర్తన కలిగి ఉండాలి



మాచారెడ్డి : మండలంలోని శాంతానంద తపోవనాశ్రమం వ్యవస్థాపకులు నిత్యానంద స్వామి 12వ వర్ధంతి సందర్భంగా బుధవారం సంస్మరణ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామ కోటి జపయజ్ఞ ప్రచారకులు కృష్ణానంద స్వామి మాట్లాడుతూ జన్మించిన ప్రతిజీవి మరణించక తప్పదన్నారు. జీవించినన్ని రోజులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రైస్ మిల్లర్ రాజమౌళి గుప్తా, ఆశ్రమ వా సులు నారాయణ, బాలేషం ఉన్నారు.

కంకి దొంగిలించి..



కారులో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి బుధవారం గజ్యానాయక్ తండా చౌరస్తాలో కారు ఆపి మక్క కంకి కొనుక్కొని అలా కారెక్కబోయాడు. ఎక్కడి నుంచి చూసిందో ఆ దొంగ కోతి మెరుపు వేగంతో వచ్చి ఆ వ్యక్తి చేతిలోని కంకిని అందరు చూస్తుండగా లాక్కెళ్లి అలా దర్జాగా కూర్చొని ఎలా తింటుందో చూడండి. – మాచారెడ్డి

సంక్షిప్తం

సంఘాలు బలోపేతం కావాలి

తాడ్వాయి : గ్రామాలలో ఉన్న అర్హులైన సంఘాలకు రుణాలు ఇప్పించి, ఆ సంఘాలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని ఐకేపీ ఏపీఎం రవీందర్ అన్నారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం మండల సమాఖ్య అధ్యక్షురాలు యశోదబాయి అధ్యక్షతన మండల సమాఖ్య సమావేశాన్ని నిర్వహించారు.

రిటైర్డ్ ఉపాధ్యాయుడి మృతి



భిక్కనూరు : మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు పైళ్ల రాంరెడ్డి (66) బుధవారం మృతి చెందాడు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయన అంత్యక్రియలను సాయంత్రం గ్రామంలో నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో గ్రామస్తులు ఆయన వద్ద చదువుకున్న పూర్వ విద్యార్థులు పాల్గొని రాంరెడ్డికి ఘన నివాళ్లు అర్పించారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

గాంధారి(ఎల్లారెడ్డి) : అర్హులైన రైతులు రైతుబీమా కోసం దరాఖస్తులు చేసుకోవాలని ఏవో నరేశ్ కోరారు. గత జూన్ 28 వరకు కొత్తగా పట్టా పాస్ బుక్కులు పొందిన 18–59 ఏళ్ల వయస్సు ఉన్న రైతులు ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శుల బదిలీ

కామారెడ్డి రూరల్ : మండలంలోని పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బదిలీ కాగా వారి స్థానంలో కొత్తగా పంచాయతీ కార్యదర్శులు బదిలీపై వచ్చినట్లు ఎంపీడీవో నాగవర్ధన్ తెలిపారు. కామారెడ్డి మండల ఎంపీవోగా పనిచేసిన మలహిరి లింగంపేటకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో తాడ్వాయిలో పనిచేసిన ఎంపీవో హెబ్‌సీబారాణి కామారెడ్డికి బదిలీపై వచ్చారు. లింగాయిపల్లికి నవనీత, క్యాసంపల్లి తండాకు నాగారాణి, శాబ్దిపూర్‌కు పి లింగం, కోటాల్‌పల్లికి దేవలక్ష్మీ, నర్సన్నపల్లికి పద్మావతిలు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. మండల పరిషత్‌లో నూతన సూపరింటెండెంట్‌గా ప్రమోద్‌కుమార్, టైపిస్ట్‌గా వేణుగోపాల్, ఆఫీస్ సబార్డినేటర్లుగా ఉస్మాన్, షరీఫ్‌లు బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

విద్యారంగానికి నిధులివ్వాలి

బాన్సువాడ : అసెంబ్లీ బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిన నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు, జిల్లా ఇన్‌చార్జి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. బుధవారం బాన్సువాడలో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర బడ్జెట్‌లో విద్య రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలన్నారు. విద్యారంగా సమస్యలపై అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన పీడీఎస్‌యూ నాయకులను అరెస్ట్ చేశారని, వారిని విడుదల చేయాలన్నారు.

బిల్లులు చెల్లించాలి

భిక్కనూరు : మాజీ సర్పంచ్‌లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ ఉపాధ్యక్షుడు గుడిసె రాములు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ తాజీ మాజీ సర్పంచ్‌లు గ్రామ పంచాయతీల్లో నిధులు లేనప్పటికీ గ్రామాల అభివృద్ధి కోసం అప్పులు చేసి సొంతంగా పనులు చేశారని, జిల్లావ్యాప్తంగా రూ. 20 కోట్ల రావాల్సి ఉందన్నారు. జీపీకి తాజా మాజీ సర్పంచ్‌లకు రూ. రెండు లక్షలకు పైగా బకాయి ఉందన్నారు.